అభినందనలు



కమిషనర్‌ను కలిసిన రహ్మత్ అలీ, హరిప్రసాద్ తదితరులు

అబిడ్స్: తెలంగాణ రాష్ట్ర వాణిజ్యపన్నుల శాఖ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రఘునంద న్‌రావును తెలంగాణ రాష్ట్ర వాణిజ్యపన్నుల శాఖ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రహ్మత్ అలీ, అసోసియేట్ అధ్య క్షుడు హరిప్రసాద్, కోశాధికారి దేవులపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వాణి జ్యపన్నుల శాఖలో ఉన్న పలు సమస్యలపై మెమోరాండం అందజేశారు. ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి సహకరిం చాలని పేర్కొన్నారు. కమిషనర్ రఘునందన్ రావు సానుకూలంగా స్పందించారు. అంచెలంచె లుగా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి వారి అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో కర్ణాకర్, ఫయూమ్, బషీర్, రవీంద్రనా యక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బంద్‌కు యువ మోర్చా మద్దతు



శివచంద్రగిరి

గౌలిపురా: ఈ నెల 18న నిర్వ హించనున్న రాష్ట్ర బంద్‌కు బీజేపీ యువ మోర్చా మద్దతు తెలుపుతుందని రాష్ట్ర అధికార ప్రతినిధి అల్లి శివచంద్రగిరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ నెల 18న నిర్వహించనున్న రాష్ట్ర బంద్‌లో తెలం గాణ ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మన భవిష్యత్తు తరాల అభివృ ద్ధి కోసం జరుగుతున్న బంద్ అన్నారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు.

ఘనంగా దీపావళి వేడుకలు



విజయనగర్‌కాలనీ: ఆసిఫ్‌నగర్ నారాయణ పాఠశాలలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రాధార ణతో వచ్చి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమలు అలరించాయి. ప్రిన్సిపాల్ శశికళ విద్యార్థులకు దీపావళి పండుగ విశేషాలను తెలియజేశారు. పర్యావరణ దీపా వళిని జరుపుకోవాలని కాలుష్యాన్ని సృష్టించే టపాకాయాలను పేల్చవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ ప్రైమరీస్కూల్ కో ఆర్డినేటర్ కె.ఫర్జానా, ఈ కిడ్స్ కో ఆర్డినేటర్ రష్మికతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బేగంపేట సీజీహెచ్‌లో సీపీఆర్‌పై ఉచిత శిక్షణ



సాక్షి, సిటీబ్యూరో: సీపీఆర్ అవగాహన వారోత్స వాల్లో భాగంగా గురువారం బేగంపేటలోని సీజీ హెచ్‌ఎస్‌లో సీపీఆర్‌పై ఉచిత శిక్షణ కార్యక్ర మాన్ని నిర్వహించినట్టు సెయింట్ జాన్ అంబు లెన్స్ డైరెక్టర్ వీవీవీఎస్ మూర్తి, సెక్రటరీ డాక్టర్ ఎం.మహేంద్ర కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. గుండె సంబంధిత అత్యవసర సమయంలో ఎలా వ్యవహరించాలో అక్కడి సిబ్బందికి శిక్షణ ఇచ్చి నట్టు వెల్లడించారు. సెయింట్ జాన్ అంబులెన్స్ సీనియర్ ఫ్యాకల్టీ సభ్యురాలు డాక్టర్ సవిత ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు పేర్కొన్నారు. ఆక స్మిక గుండెపోటు సంకేతాలను ఎలా గుర్తించాలో కూడా వివరించినట్టు తెలిపారు.

గంజాయి మత్తులో న్యూసెన్స్ చేస్తున్న వ్యక్తికి జైలు

డబీర్‌పురా: గంజాయి మత్తులో స్థానికంగా న్యూసెన్స్ చేస్తున్న ఓ వ్యక్తికి ఏడు రోజుల జైలు శిక్ష పడిన ఘటన రెయిన్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరి ధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..మాదన్నపేట్ ఈద్గా ప్రాంతానికి చెం దిన మహ్మద్ ఫైసల్ (21) రెయిన్‌బజార్ పోలీస్‌స్టే షన్ పరిధిలో గంజాయి సేవిస్తూ మహ్మద్ ఇమ్రాన్ అనే వ్యక్తిని అవసరంగా దుర్భాషలాడుతూ కొట్టాడు. దీనిపై బాధితుడు ఇమ్రాన్ ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ–పెట్టీ కేసు నమోదు చేసుకొని మహ్మద్ ఫైసల్‌ను అరెస్ట్ చేసి గురు వారం నాంపల్లిలోని కోర్టులో హాజరుపరచగా ఏడు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

నేడు డయల్ యువర్ డీఎం

గోల్కొండ: ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి తమ సంస్థ ఎప్పుడు ముందుంటుందని టీజీఎస్‌ఆర్టీసీ మెహిదీపట్నం డిపో మేనేజర్ బి.వి.కృష్ణమూర్తి అన్నారు. ఇందు లో భాగంగానే శుక్రవారం డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రయాణికులు, కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల వారు తమ సలహాలు, సూచన లను తెలపవచ్చునని ఆయన అన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 99592 26133లో సంప్రదించాలని కోరారు.

వ్యాపారుల స్వార్థం.. ప్రయాణికులకు శాపం

- లంగర్‌హౌస్‌లో అభివృద్ధి పనులను అడ్డుకుంటున్న వ్యాపారులు
- వ్యాపారుల స్వార్థంతో ప్రయాణికుల తీవ్ర ఇబ్బందులు



అందరికీ సౌకర్యంగా ఉన్న లంగర్‌హౌస్ పాత బస్టాప్ (ఫైల్)



తాగుబోతులకు అడ్డాగా బాపుఘాట్ వద్ద బస్టాప్

లంగర్‌హౌస్: లంగర్‌హౌస్‌లో వ్యాపారుల్లో, స్థాని కులలో రోజురోజుకూ అసహనం పెరిగిపోతోంది. తమ వ్యాపారాలకు అడ్డు వస్తాయంటూ కనీస మౌలిక సదుపాయాలను అడ్డుకుంటున్నారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి మొదలుకొని, బస్టాప్, మూత్ర విసర్జన శాలలు ఏర్పాట్ల వరకు వ్యాపారులు తిరస్కరిస్తున్నారు. ఫలితంగా నిత్యం పాదచా రులు, ఆటోవాలాలు గొడవలకు దిగుతున్నారు. బాపూనగర్ పెట్రోల్ బంక్ వద్ద ఉన్న బస్టాప్‌ను తొలగించి ఊరి చివర ఏర్పాటు చేయాలని బంక్ నిర్వాహకులు కోర్టుకు వెళ్లడంతో ఈ గొడవలు మళ్లీ మొదలయ్యాయి.

ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయొద్దని..

రోడ్డు ప్రమాదాల నివారణకు అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇక్కడ ఫుట్‌ఓవర్ బ్రిడ్జి మంజూరు చేసింది. ఈ బ్రిడ్జి వల్ల తమ వ్యాపారులు దెబ్బతిం టాయని కొందరు అడ్డుకున్నారు. అప్పటి నగర కమిషనర్ సోమేష్‌కుమార్ స్వయంగా ఇక్కడకు చేరుకొని పలుమార్లు స్థానికులతో మాట్లాడినా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జిని టిప్పుఖాన్ బ్రిడ్జి వద్ద మిలటరీ వారి కోసం తరలించారు.

బస్ భవన్ నిర్మించొద్దని..

సుదూర ప్రాంతాల ప్రయాణికుల రద్దీ ఎక్కువ ఉం డటంతో వైఎస్సార్ ఆనాడు ఇక్కడ బస్ భవన్ నిర్మా ణానికి నిధులు కూడా మంజూరు చేశారు. అప్పటి నుంచి బాగానే ఉన్న వ్యాపారులు వైఎస్సార్ మరణం తరువాత కనీస మౌలిక సదుపాయాల ఏర్పాటును కూడా అడ్డుకుంటువస్తున్నారు. లంగర్ హౌస్ నుంచి సుదూర ప్రాంతాలకు, పక్క రాష్ట్రా లకు రాకపోకలు వేల సంఖ్యలో కొనసాగిస్తుండగా అక్కడ బస్ భవన్ నిర్మాణానికి ఆర్టీసీ అధికారులు గతంలో శ్రీకారం చుట్టారు. దీనిని అడ్డుకున్న స్థానిక వ్యాపారులు ఆ ప్రాంతాల్లో నేటికీ కనీసం బోర్డు, షెడ్డును కూడా ఏర్పాటే చేయనివ్వట్లేదు.

బస్టాప్ ఉండ వద్దని..

అయితే ఫ్లై ఓవర్ చివరలో బస్టాప్, ప్రారంభం వద్ద మరో ప్రధాన బస్టాప్‌ను కొనసాగిస్తున్నారు. కాలనీలు, బస్తీలు లోపలి వరకు ఉండగా ఈ బస్టాప్‌లకే స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అయితే వ్యాపారులు అడ్డు చెప్పడంతో ఊరి చివ రన బాపూఘాట్ వద్ద బస్టాప్ ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులు ఆలోచిస్తున్నారు.

తప్పని ట్రాఫిక్ తిప్పలు..

ప్రస్తుతం బాపూఘాట్ ముందు బస్టాప్‌ను కొన సాగిస్తున్నారు. ఇక్కడ రోడ్డు మరీ ఇరుకుగా ఉం టుంది. దీనికి తోడు గుండు పోచమ్మ ఆలయం ఎదురుగా రోడ్డు విస్తరణ చేయలేదు. మరో వైపు రాజేంద్రనగర్ వెళ్లే వాహనాలు ఇక్కడే యూ టర్న్ చేసుకుంటారు. దీంతో ఈ ప్రాంతంలో నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతుంది.

దర్గా వద్ద బస్టాప్ ఏర్పాటు చేయాలి..

అయితే బాపూనగర్ బస్టాప్‌కు అతి దగ్గరలో రోడ్డు మధ్య దర్గా ఉంది. ఆ దర్గాకు అటు వైపు ఉన్న రోడ్డు నిరుపయోగంగా మారింది. అయితే అక్కడ బస్టాప్ ఏర్పాటు చేస్తే బస్సులు లోపలికి వెళ్లి, తిరిగి రాడానికి కూడా వీలు ఉంటుందని, అధికా రులు ఈ స్థలాన్ని పరిశీలించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

తెలంగాణ బంద్‌కు సంపూర్ణ మద్దతు



కార్వాన్ బీసీ ఐక్యవేదిక సమావేశం

గోల్కొండ: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 18న ఇచ్చిన తెలంగాణ బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని కార్వాన్ బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు కొల్లూరి అనిల్‌కుమార్ అన్నారు. బం ద్‌కు మద్దతు తెలిపేందుకు గురువారం గుడిమల్కా పూర్‌లో బీసీ ఐక్యవేదిక కార్యవర్గ సమావేశం జరి గింది. ఆయన మాట్లాడుతూ..బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సమంజసమే అని ఈ రిజర్వేషన్‌తో రాజకీయంగా బీసీలకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ నెల 18న జరిగే బంద్‌కు కార్వాన్ నియోజకవర్గంలోని విద్యా సంస్థలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా పాల్గొని ఇంత వరకు అన్యాయానికి గురవుతున్న బీసీలకు మద్దతు తెల పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు అడిగే మల్లికార్జున్, ప్రధాన కార్య దర్శి అంబటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పంబి శ్రీని వాస్‌తో పాటు సోమాని వెంకటేష్, ఆకుల గోవ ర్థన్, యశ్వంత్‌చారి తదితరులున్నారు.

ఐపీఎస్ అధికారి ఆత్మహత్యపై | సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి



నిరసన తెలుపుతున్న డీవైఎఫ్ఐ నాయకులు

చాంద్రాయణగుట్ట: హరియాణాలో ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య కేసును సిట్టిం గ్ జడ్జితో విచారణ జరిపించాలని సీఐటీయూ సౌత్ జిల్లా కార్యదర్శి ఎ.కృష్ణానాయక్ డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పూరన్ కుమార్ ఆత్మహ త్యను నిరసన వ్యక్తం చేస్తూ జంగమ్మెట్‌లోని అంబే డ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉన్నత ఉద్యోగా లలో కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రత్యేక చట్టం చేయాలన్నారు. ఈ ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యే అని మండిపడ్డారు. అదనపు డీజీపీ స్థాయి అధికారి ఆత్మహత్య చేసుకునేంతలా వేధిం పులకు గురి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను, భరత్, రాజేష్, నవీన్, అజయ్, శ్రీనివాస్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్ వెంటే రాష్ట్ర ప్రజలు'



అలీ మస్కతిని సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

చార్మినార్: మస్కతి డైరీ ప్రొడక్ట్స్ డైరెక్టర్, అలీ మస్కతి కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా గురువారం పలువురు బీఆర్‌ఎస్ నాయకులు ఆయనను కలిసి ఘనంగా సత్కరించారు. పాతబస్తీలో పార్టీకి బలమైన నాయ కులు దొరికారని..ఆయన నాయకత్వంలో మేమం తా కలిసి కట్టుగా పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని బీఆర్‌ఎస్ నాయకులు ఫైజల్ ఖాన్, ఫెరోజ్ ఖాన్, మహ్మద్ అబ్దుల్ ఖయ్యూం, ఒసామా అలీ ఖాన్ తదితరులు అన్నారు. ఈ సందర్భంగా అలీ మస్కతి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజలు బీఆర్ ఎస్ వెంటే ఉన్నారని..రాబోయే కాలంలో రాష్ట్ర ప్రజలు బీఆర్‌ఎస్‌కే పట్టం కట్టనున్నారన్నారు.

'సాక్షి'పై కుట్రలను తిప్పికొట్టాలి

టీడబ్ల్యూజేఎఫ్ ఖండన

చార్మినార్: సాక్షి మీడియాపై ఏపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రతి జర్నలిస్టు ప్రతిఘటించా ల్సిన అవసరం ఉందని తెలంగాణ వర్కింగ్ జర్న లిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు పిల్లి రామచందర్ అన్నారు. సాక్షిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ గురువారం రాత్రి జరిగిన కొవ్వొత్తుల నిర సన ప్రదర్శనలో ఆయన పాల్గొని ఏపీ ప్రభుత్వం వత్తిడి మేరకు పనిచేస్తున్న పోలీసుల పనితీరును వ్యతిరేకించారు. ఏపీలో జరుగుతున్న నకిలీ మద్యం పై సాక్షి ప్రతిరోజు వాస్తవ పరిస్థితులను పాఠకు లకు అంది స్తుండగా దానిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న ఏపీ ప్రభుత్వం తీరును ప్రజలు గమ నిస్తున్నా రన్నారు. నకిలీ మద్యం కేసులో ఇరుక్కుని అతలాకుతలమవుతున్న టీడీపీ నాయకులను కాపాడే ప్రయత్నంలో ఏపీ ప్రభుత్వ ఉన్నదని.. దానిని పక్కదోవ పట్టించేందుకే సాక్షిపై కేసులు నమోదు చేస్తూ.. జర్నలిస్టులను భయాందోళనకు గురి చేసే ప్రయత్నం దారుణం అన్నారు. తమకు వ్యతిరేకంగా వార్తలు ప్రచురిస్తే.. కేసుల పేరుతో భయపెడతారా..ఆయా కథనాలకు సంబంధించి నిజ నిర్ధారణ చేసుకొని నిందితులను కఠినంగా శిక్షిం చాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా జర్నలిస్టుల పైనే కేసులు పెట్టడం సరైనది కాదన్నారు. ఇప్పటికై నా సాక్షిపై పెట్టిన కేసులను బేషరతుగా ఎత్తివేసి నకిలీ మద్యం కేసులోని నిందితులను కఠినంగా శిక్షిం చాలని ఆయన సూచించారు. ఇంకా ఈ కార్యక్రమం లో పాతబస్తీకి చెందిన రిపోర్టర్లు పెండ్యాల లక్ష్మణ్, సర్వేశ్వరరావు, శ్రీనివాస్, రాజేష్ కుమార్, జలీల్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్



జియాగూడ: డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్స్ మాట్లా డడంతో పాటు ట్రాఫిక్ వాయిలెన్స్ చేస్తున్న వాహనదారులపై కేసులు నమోదు చేసినట్లు గోషామహల్ ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి, కుల్సుం పురా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఈ మేరకు గురువారం గోషామహల్ ట్రాఫిక్ ఏసీపీ పరిధిలోని కుల్సుంపురా, గుడి మల్కాపూర్, రేషన్‌బౌలి ప్రాంతాల్లో సిబ్బం దితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహిహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పలు ప్రాం తాల్లో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఫోన్స్ మాట్లా డుతూ డ్రైవ్ చేస్తున్న వాహనదారులతో పాటు ట్రాఫిక్ వాయిలెన్స్ చేస్తున్న వారికి అవగాహన కల్పిస్తూ 30 మంది వాహనదారులపై కేసులు నమోదు చేశామన్నారు.

వినియోగదారుల సమస్యల పరిష్కారానికే 'బస్తీబాట'



బస్తీబాటలో విద్యుత్ శాఖ సీఎండీ ముషరఫ్ అలీ ఫారూఖీ తదితరులు

గోల్కొండ: విద్యుత్ వినియోగదారుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు 'బస్తీబాట' కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషరఫ్ అలీ ఫారూఖీ అన్నారు. గురువారం ఆయన షేక్‌పేట్ డివిజన్‌లోని ఓయూ కాలనీ దాన్ని పరిసరాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు తదితర వాటిని పరిశీలించారు. వినియోగదారు లను కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అధికారుల పనితీరుపై కూడా ఆయన ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్స్ డైరెక్టర్ నర్సింహులు, సీఈ ప్రభాకర్, ఎస్ఈ సెంట్రల్ వెంకన్న, మెహిదీపట్నం డివిజన్ డీఈ సుధీర్, ఏడీఈ గోల్కొండ డివిజన్ ఎం.మాధ వరావు, షేక్‌పేట్ డివిజన్ ఏఈ మహ్మద్ జాఫర్ తదితరులున్నారు.

ఎగ్జిబిషన్ ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు



బీఎన్ రాజేశ్వర్

అబిడ్స్: 85వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన శాల (నుమాయిష్) పకడ్బందీగా నిర్వహించి సం దర్శకులకు అన్ని రకాల వసతులు కల్పించేందుకు పాటుపడుతామని ఎగ్జిబిషన్ సొసైటీ గౌరవ కార్యదర్శి బీఎస్.రాజేశ్వర్ వెల్లడించారు. జనవరి 1 నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు కొనసాగే ఎగ్జిబి షన్–2026కు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. శుక్రవారం ఎగ్జిబిషన్ గ్రౌం డ్స్‌లోని తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడు తూ..అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన నిమిత్తం స్టాల్‌లను ఏర్పాటు చేసుకునేందుకు దరఖాస్తులను ఆహ్వానించడం జరిగిందని అక్టోబర్ 1 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కాగా ఇప్పటి వరకు పెద్ద ఎత్తున దరఖా స్తులు అందుతున్నాయన్నారు. ఎగ్జిబిషన్ నిర్వహణకు మొత్తం 32 సబ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుదన్నారు. ఎగ్జిబిషన్ నిర్వహణ ద్వారా వచ్చే ఆదాయంతో తెలంగాణ నలుమూలలా దాదాపు 20 విద్యాసంస్థలను నిర్వహిస్తున్నామ న్నారు. కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాలను ఇం జినీరింగ్ కళాశాలగా ఏర్పాటు చేసేందుకు ప్రభు త్వానికి దరఖాస్తు చేసి అధికారులతో సంప్రదిం పులు జరుపుతున్నామన్నారు. శుక్రవారం జరిగే మేనేజింగ్ కమిటీ సమావేశంలో ఎగ్జిబిషన్ నిర్వ హణ విషయమై పలు నిర్ణయాలను తీసుకోవడం జరుగుతుందని బీఎస్.రాజేశ్వర్ తెలిపారు.

'రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీతో విసిగిపోయారు'



సలావుద్దీన్ లోధీ

చార్మినార్: రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీతో విసిగిపోయారని బీఆర్‌ఎస్ పార్టీ చార్మినార్ నియోజకవర్గం ఇన్‌చార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ అన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టకుండా.. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పొడుతోం దన్నారు. అందుకే మైనార్టీ నాయకుడు అలీ మస్కతి సైతం పార్టీకి గుడ్ బై చెప్పి బీఆర్‌ఎస్‌లో చేరారన్నారు. అలీ మస్కతి పార్టీలో చేరడాన్ని తాను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానన్నారు. ప్రస్తుతం జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో నియోజకవర్గం ప్రజలు తమ పార్టీ అభ్యర్థినే గెలిపించడా నికి సిద్ధంగా ఉన్నారన్నారు. బీహార్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీతో పొత్తు కోసం హైదరాబాద్ ఎంపీ అక్కడి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి లేఖ రాయగా..తిరస్కరించారని. ఇక్కడ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్య ర్థికి మద్దతు తెలియజేయడం గమనార్హమన్నారు. ఇక్కడ కాంగ్రెస్‌తో దోస్తానా చేస్తున్న అసదుద్దీన్ ఒవైసీని బీహార్ కాంగ్రెస్ ఛీ కొడుతోందన్నారు.

ఫార్మసీ ఆఫీసర్స్ సమస్యలను పరిష్కరించాలి



సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న బత్తిని సుదర్శన్ గౌడ్

సుల్తాన్‌బజార్: ఫార్మసీ ఆఫీసర్స్ సమస్యలు పరిష్క రిస్తానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్ తెలిపారు. ఫార్మసీ ఆఫీసర్స్ సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ జిల్లాకు వచ్చిన సందర్భంగా ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్‌లో స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్‌గౌడ్ ముఖ్యమంత్రిని స్వయంగా కలిసి విన తిపత్రం సమర్పించారు. మెడికల్ అండ్ హెల్త్ సర్వీ సెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ఎంహెచ్‌ఎస్‌ఆర్‌బి)లో ఉన్న పెండింగ్ 732 ఫార్మసీ ఆఫీసర్స్ పోస్టుల నియామక ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్రతి పీహెచ్‌సీలలో ముగ్గురు ఫార్మసీ ఆఫీసర్స్ నియామకం, పల్లె, బస్తీ దవాఖానాలు ఫార్మసీ ఆఫీసర్ల పోస్టులు నియమిం చాలని సీఎంకి వివరించారు. దీనిపై సీఎం సానుకూ లంగా స్పందించారని, అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్లు సుదర్శన్‌గౌడ్ అన్నారు.

పేద ప్రజలకు అండగా బీఆర్‌ఎస్ పార్టీ



అఫ్జల్‌గంజ్: పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజ లకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. గౌలిగూడలోని మహాత్మాగాంధీ బస్‌స్టాం డ్ లోపల, వెలుపల గల రెండు ఆటో స్టాండ్‌లను తొలగించాలని రంగారెడ్డి రీజియన్ రీజినల్ మేనే జర్ ఆటో డ్రైవర్లపై ఒత్తిడి తీసుకురావడంతో వారు గోషామహల్ బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు ఆనంద్‌కుమార్‌గౌడ్‌ను కలిసి సమస్యను వివరిం చారు. స్పందించిన ఆనంద్‌కుమార్ గౌడ్ గురు వారం ఆటోడ్రైవర్లతో బీఆర్‌ఎస్ భవన్‌కు వెళ్లి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి డ్రైవర్‌ల సమస్యలను వివరించారు. స్పందించిన కేటీఆర్ రవాణా శాఖ మంత్రి, ఆర్టీసీ ఎండీతో మాట్లాడి ఆటో స్టాండ్‌లను తొలగించకుండా చూసి ఆటోడ్రైవ ర్‌లకు న్యాయం జరిగేలా చూస్తానని హామీని చ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్, జాం బాగ్ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు అహ్మద్, ఆటోడ్రైవర్ పాల్గొన్నారు.

కేటీఆర్‌కు కృతజ్ఞతలు..

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచార హడావుడిలో ఉన్నప్ప టికీ కేటీఆర్ ఆటోడ్రైవర్‌ల సమస్యలను ఎంతో ఓపి కగా విన్నారు. అంతేకాకుండా ఆటోడ్రైవర్‌లతో ఆయన సమావేశమై డ్రైవర్‌ల సమస్యను పరిష్కరిం చేందుకుగాను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, ఆర్టీసీ ఎండీలతో మాట్లాడి సమస్య పరిష్కారానికి హామీని వ్వడంతో ఆటోడ్రైవర్‌లు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ కేటీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కల్తీ తేనె విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

సంతోష్‌నగర్: కల్తీ తేనె విక్రస్తున్న ఓ వ్యక్తిని కంచన్ బాగ్ పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. ఇన్‌స్పెక్టర్ కమల్ కుమార్ తెలిపిన వివ రాల ప్రకారం..పశ్చిమ బెంగాల్‌కు చెందిన క్రాంతి మండల్ (32) బెల్లం పాకుతో కల్తీ తేనెను తయారు చేస్తున్నాడు. తయారు చేసిన కల్తీ తేనెను గురు వారం హఫీజ్ బాబానగర్‌లో విక్రయిస్తున్నాడు. దీనిపై విశ్వసనీయ సమాచారం మేరకు కంచన్ బాగ్ పోలీసులు దాడులు నిర్వహించి క్రాంతి మం డల్‌ను అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 100 కేజీల కల్తీ తేనెను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

డ్రంకన్ డ్రైవ్‌లో 12 మందిపై కేసు

సంతోష్‌నగర్: వాహనదారులు మద్యం సేవిం చి వాహనాలు నడపరాదని సంతోష్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ ఆసిఫ్ అన్నారు. సంతోష్‌నగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చంపాపేట్ సిగ్నల్ వద్ద బుధ వారం రాత్రి పోలీసు ఉన్నతాధికారుల ఆదే శాల మేరకు డ్రంకన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ డ్రంకన్ డ్రైవ్‌లో 12 మంది మందుబాబులపై కేసులు నమోదు చేశామ న్నారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడిపితే తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు వెంకటప్ప, జనార్దన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'జూబ్లీహిల్స్‌లో బీజేపీ విజయం ఖాయం'



ప్రణయ్‌కుమార్

జియాగూడ: జూబ్లీహిల్స్ అసెంబ్లీ బై ఎలక్షన్స్‌లో బీజేపీదే విజయం ఖాయమని జియాగూడ బీజేపీ కార్యదర్శి ఆడాల ప్రణయ్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు నిరుపేదలకు బాసటగా నిలుస్తున్నా యన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ లను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. ఇక బీఆర్‌ఎస్ ప్రజలకు చేసింది ఏమీ లేదని పేర్కొన్నారు. దేశ ప్రజలు బీజేపీ వైపే మొగ్గు చూపుతున్నారన్నారు.

పాతబస్తీలో అమీన్ పటేల్ పర్యటన



అమీన్ పటేల్‌ను సత్కరిస్తున్న పులిపాటి రాజేష్ కుమార్

చార్మినార్: హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నియమించడానికి గురువారం పాతబస్తీని సందర్శించిన ఏఐసీసీ అబ్జర్వర్ అమీన్ పటేల్ పలువురు నాయకులు, కార్యకర్తల అభి ప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా నియోజకవర్గం ఇన్‌చార్జి పులిపాటి రాజేష్ కుమార్ ఆయనకు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. దూద్‌బౌలి, కిషన్‌బాగ్, ఫల క్‌నుమా, రామ్నాస్‌పురా డివిజన్లలో పర్యటించి ప్రతి కాంగ్రెస్ నాయకునితో, కార్యకర్తతో డీసీసీ అధ్యక్షుని ఎంపికలలో వారి వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్య క్షుడు వలి ఉల్లాహ్ సమీర్, కాంగ్రెస్ నాయకులు కన్నయ్య లాల్, ఇక్బాల్, జబ్బార్, మీర్ మహమ్మద్, డివిజన్ అధ్యక్షుడు భాను యాదవ్, నజీర్ ఖాన్, ఇర్ఫాన్, బారి ఖాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మజ్లిస్ పార్టీలో యువతకు ప్రాధాన్యం



గోల్కొండ: మజ్లిస్ పార్టీలో యువతకు ఎంతో ప్రాధాన్యం ఉం దని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. గురువారం ఆయన నానల్‌నగర్ డివిజన్‌లోని ఖాదర్ బాగ్, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులతో మాట్లా డి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఖాదర్ బాగ్‌లో దివంగత మజ్లిస్ నాయకులు షబ్బీర్‌ఖాన్ ఎన్నో అభివృద్ధి పనులు చేయించారని ఖాదర్‌బా గ్‌తో పాటు ఇందిరానగర్ అభివృద్ధికి ఆయన ఎప్పుడూ తనను కలిసి వివరించే వారిన్నారు. ఈ కార్యక్రమంలో అమీర్‌ఖాన్‌తో పాటు పలువురు మజ్లిస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాం'

సుల్తాన్‌బజార్: తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టీటీఏ) ఆధ్వర్యంలో అమెరికాలోని 15 రాష్ట్రాలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని టీటీఏ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ విజయపాల్‌రెడ్డి, కో ఛైర్మన్ డాక్టర్ మోహన్ రెడ్డి, టీటీఏ అధ్యక్షుడు నవీన్‌రెడ్డి అన్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బతుకమ్మతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమెరికాలో ఉం టున్న తెలుగు కుటుంబాలు పాల్గొన్నాయన్నారు.



వేడుకల్లో టీటీఏ ప్రతినిధులు